ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

మన ప్రజా ప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :296 గురువారం ఆగష్టు 20 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# అక్రమ వసూళ్లకు తెరలేపుతున్న....
# విశాఖపట్నం జిల్లా గాజువాక సబ్ రిజిస్ట్రార్

- అవినీతి మత్తులో విశాఖపట్నం జిల్లా గాజువాక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం...
- రిజిస్ట్రేషన్లలో అక్రమ వసూళ్లు.. ప్రతి పనికి ఒక రేట్ ఫిక్స్...?
- విశాఖపట్నం జిల్లా కేంద్రంలోని గాజువాక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.
- ఫైళ్లను బట్టి అదనపు వసూళ్లు జరుగుతున్నాయన్న వాదనలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.
- స్థానికుల ప్రకారం, సాధారణ రిజిస్ట్రేషన్లతో పాటు వివాదాస్పద భూముల వ్యవహారాల్లో మరింత ఖర్చు అవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.
- అయితే, ఈ ఆరోపణలపై అధికారుల స్పందన స్పష్టంగా తెలియాల్సి ఉంది.







( ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం విశాఖపట్నం జిల్లా గాజువాక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం )//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా : ఏజెంట్ తో వెళ్తేనే ఫైల్లు ముందుకు...ఆ కార్యాలయంలో ఏజెంట్ల ప్రమేయం అధికంగా ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. "ఏజెంట్ లేకుండా పని కష్టంగా మారుతోంది" అనే భావన కొంతమంది పౌరుల్లో ఉందని తెలుస్తోంది. అయితే, ఈ విషయంపై సంబంధిత అధికారుల నుంచి అధికారిక వివరణ రావాల్సి ఉంది. ప్రజా సేవా కేంద్రాల్లో పారదర్శకత మరింత బలోపేతం కావాలని పలువురు కోరుతున్నారు




▶**ఆన్‌లైన్ వ్యవస్థ అమలైన అవినీతి తగ్గట్లే...** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ వ్యవస్థ ఉన్నప్పటికీ, ప్రాక్టికల్ అమలులో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఎదురవు తున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ లోపాలను సరిదిద్దితే ప్రజలకు మరింత సౌలభ్యం కలుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.




▶**అధికారులు మొద్దు నిద్ర విడి సమస్యలను పరిష్కరించాలి..** ఇప్పటికైనా విశాఖపట్నం జిల్లా యంత్రాంగం మొద్దు నిద్ర విడి రిజిస్ట్రేషన్ ప్రక్రియలపై సమీక్ష నిర్వహించాలని కార్యాలయ పరిసరాల్లో పారదర్శక వ్యవస్థను బలోపేతం చేయాలని అవసరమైతే విచారణ చేపట్టాలనిప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవలందించే కేంద్రాలుగా నిలవాలనే ఆశతో, ఆరోపణలపై స్పష్టత రావాలని గాజువాక ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఇంత వ్యవహారం జరుగుతున్న జిల్లాలో జాడలేని అవినీతి నిరోధక శాఖ విజిలెన్స్ అధికారులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పై నిఘాను వహిస్తే అక్కడ జరిగే వ్యవహారం అంతా బట్టబయలు అవుతుంది వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మ కథనంతో మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో



మన ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

# ప్రజా ప్రతినిధి

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :296 గురువారం ఆగష్టు 20 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH


## ఆక్రమిత భూములపై మంత్రి ఆదేశాలు

- ఆక్రమణలపై క్షేత్రస్థాయి విచారణకు ఆదేశం
- పల్లెగూడెం అభివృద్ధికి రూ.61.76 కోట్లు
- అర్హులందరికీ ఇళ్ల స్థలాల హామీ
- కొత్త అంగన్‌వాడీ భవనానికి మంజూరు

ఖమ్మం రూరల్, ఆగస్టు 19 (మనప్రజాప్రతినిధి): ప్రభుత్వ, అసైన్డ్ భూములను అక్రమంగా ఆక్రమించిన వారి నుంచి వెంటనే స్వాధీనం చేసుకుని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి ఆక్రమణలను గుర్తించి వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని బుధవారం ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హ కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భూములను సమీకరించి



పేదలకు ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పల్లెగూడెం సమగ్ర అభివృద్ధి కోసం మొత్తం రూ.61.76 కోట్లతో పలు పనులు చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. గ్రామంలో ఇప్పటికే రూ.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని, గొల్లగూడెం నుంచి పల్లెగూడెం వరకు ఎన్ఎస్పీ కాల్వ గట్టుపై రూ.5.80 కోట్లతో మోడల్ సీసీ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని 2

## ఆశ్రమ పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



- కోటపల్లి పాఠశాలను సందర్శించిన మంత్రి వివేక్ వెంకటస్వామి
- సింగరేణి సీఎస్ఆర్ నిధులతో మౌలిక వసతుల కల్పన
- విద్యార్థులకు నాణ్యమైన విద్యం లక్ష్యమని స్పష్టం
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ

2

## ఫొటోగ్రాఫర్ల సేవలు అమూల్యం చంద్రబాబు



- ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు
- చరిత్రను భద్రపరిచే ఫొటోగ్రాఫర్లు
- మీడియా ప్రతినిధులతో సీఎం సమావేశం
- ఫొటోగ్రఫీ సమాజానికి అభినందనలు

2

## భారత-ఆస్ట్రియా ఎన్నికల సహకార చర్చలు



- జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలో భేటీ
- ఆస్ట్రియా రాయబారితో కీలక సమావేశం
- ఎన్నికల నిర్వహణపై సహకారం విస్తరణ
- సిబ్బంది శిక్షణకు ఉమ్మడి కార్యాచరణ

2

## నేరాల నియంత్రణకు డ్రోన్ నిఘా



- క్రైమ్ ప్రోన్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణ ముమ్మరం
- ఎస్పీ ఆదేశాలతో చర్యలు

2

## ప్రపంచ ఛాయాచిత్రకారులకు కిషన్‌రెడ్డి శుభాకాంక్షలు



- ఛాయాగ్రాహకుల సేవలకు ప్రశంసలు
- చరిత్రను భద్రపరిచే చిత్రాల ప్రాధాన్యం
- భావితరాలకు జ్ఞాపకాల వారధి

హైదరాబాద్, ఆగస్టు 19 (మనప్రజాప్రతినిధి): ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి దేశవ్యాప్తంగా ఉన్న ఛాయాగ్రాహకులు, ఫొటోగ్రఫీ అభిరుచి కలిగిన వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తమ సృజనాత్మకత, అంకితభావం, దూరదృష్టితో సమాజంలోని అందాలను, వైవిధ్యాన్ని 2

## ఆగస్టు 25న ఉద్యోగ మేళా



- మెడ్ ప్లస్‌లో 100 పోస్టుల భర్తీ
- ఫార్మసిస్ట్, అసిస్టెంట్ పోస్టులకు అవకాశం
- ఉస్మానియా యూనివర్సిటీలో ఇంటర్వ్యూలు

హైదరాబాద్, ఆగస్టు 19 (మనప్రజాప్రతినిధి): నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ నెల 25న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో ప్రకటించింది. మెడ్ ప్లస్ గ్రూప్ సహకారంతో నిర్వహించే ఈ ఉద్యోగ మేళాలో ఫార్మసిస్ట్, అసిస్టెంట్ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ఉన్న యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో కార్యాలయంలో ఆగస్టు 25న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. మొత్తం 100 ఖాళీలను ఈ ఉద్యోగ మేళా ద్వారా భర్తీ చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. డీ ఫార్మసీ, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ పూర్తి చేసిన అభ్యర్థులతో పాటు ఏదైనా డిగ్రీ 2

## బ్యాంకులు రైతుల వద్దకే వెళ్లాలి




- భట్టి విక్రమార్క కీలక సూచనలు
- వ్యవసాయ రుణాలే అభివృద్ధికి పునాది
- తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు బ్యాంకుల భాగస్వామ్యం
- 2047 బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్ ప్రతిపాదన

హైదరాబాద్, ఆగస్టు 19 (మనప్రజాప్రతినిధి): తెలంగాణను 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్య సాధనలో బ్యాంకింగ్, ఆర్థిక రంగాలు కీలక భాగస్వాములుగా మారాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యయంతో మాత్రమే ఈ లక్ష్యం సాధ్యం కాదని, భారీ ప్రైవేట్ పెట్టుబడులు, బలమైన ఆర్థిక 3

మన ప్రజాప్రతినిధి



# ఆక్రమిత భూములపై మంత్రి ఆదేశాలు

మెదటి పేజీ తరువాయి



చెప్పారు. పల్లెగూడెం నుంచి మంగళగూడెం వరకు రూ.55 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించడం ద్వారా ప్రజల రాకపోకలకు సౌలభ్యం కల్పించడమే లక్ష్యమని తెలిపారు.కేవలం రెండు నెలల వ్యవధిలో రూ.20 లక్షల వ్యయంతో గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని నాణ్యతతో పూర్తి చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులను మంత్రి అభినందించారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షలతో కొత్త అంగన్‌వాడీ భవన నిర్మాణానికి తక్షణమే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అర్హులైన వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఈ నెల 31వ తేదీలోగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన


మెదటి పేజీ తరువాయి



చెన్నూరు, ఆగస్టు 19 (మనప్రజాప్రతినిధి): కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనులు-భూగర్భ వనరుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సింగరేణి సీఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాఠశాల ఆవరణను పరిశీలించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం, వసతి సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉన్న ఈ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు విద్య అందిస్తున్న తీరు సంతోషకరమని అన్నారు. అయితే విద్యార్థులు తగిన మౌలిక వసతులు లేక నేలపై కూర్చొని చదువుకోవడం బాధ కలిగించిందని పేర్కొన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి అదనపు తరగతి గదులు, ఫర్నిచర్, తాగునీటి సదుపాయాలు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.సింగరేణి సీఎస్ఆర్ నిధుల ద్వారా చేపట్టనున్న అభివృద్ధి పనులు విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరుస్తాయని మంత్రి వివరించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టణ ప్రాంతాల విద్యార్థులతో సమానంగా నాణ్యమైన విద్యను పొందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని చెప్పారు. విద్యా రంగ బలోపేతమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వివేక్ వెంకటస్వామి అన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ద్వారా వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్యతోనే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు పెద్ద లక్ష్యాలు పెట్టుకుని కష్టపడి చదవాలని మంత్రి పిలుపునిచ్చారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తారని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో ఎటువంటి రాజీ ఉండదన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యాశాఖ సిబ్బంది, సింగరేణి ప్రతినిధులు పాల్గొన్నారు. కోటపల్లి ఆశ్రమ పాఠశాలలో చేపట్టనున్న అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన ప్రతి చర్యను కొనసాగిస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

# ఫొటోగ్రాఫర్ల సేవలు అమూల్యం చంద్రబాబు

మెదటి పేజీ తరువాయి



అమరావతి, ఆగస్టు 19 (మనప్రజాప్రతినిధి): ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫొటోగ్రాఫర్లకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చరిత్రను నమోదు చేయడంలో, జ్ఞాపకాలను భద్రపరచడంలో, మానవ జీవిత అనుభవాలను చిత్రాల రూపంలో నిలిపి ఉంచడంలో ఫొటోగ్రాఫర్ల పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. సమాజానికి కనిపించని ఎన్నో కథలను వారు తమ కెమెరాల ద్వారా ప్రపంచానికి పరిచయం చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా మీడియా, వృత్తిపరమైన ఫొటోగ్రాఫర్లతో సమావేశం కావడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఫొటోగ్రాఫర్లు తమ నిబద్ధత, కళాత్మక దృష్టి, నిరంతర శ్రమతో సమాజానికి కొత్త కోణాలను చూపిస్తున్నారని అన్నారు. వారి కృషి వల్లే ఎన్నో సంఘటనలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు.ప్రతి ఫొటో ఒక కాలానికి చెందిన విలువైన క్షణాన్ని భవిష్యత్ తరాలకు అందించే సాక్ష్యంగా నిలుస్తుందని చంద్రబాబు అన్నారు. యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు, సామాజిక ఉద్యమాలు, విజయోత్సవాలు వంటి ఎన్నో సందర్భాలను చిత్రీకరించి చరిత్రలో భద్రపరచే బాధ్యత ఫొటోగ్రాఫర్లదేనని చెప్పారు. వారి పని కేవలం చిత్రాలను తీయడం మాత్రమే కాదని, కాలాన్ని నిలుపుకోవడమేనని అభిప్రాయపడ్డారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలను ప్రజలకు చేరవేయడంలో మీడియా ఫొటోగ్రాఫర్ల పాత్ర ఎంతో కీలకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఒక్క చిత్రం వేల మాటలకు సమానమనే మాట ఫొటోగ్రఫీ విలువను తెలియజేస్తుందని అన్నారు. ప్రజల్లో అవగాహన పెంచడంలో, నిజాలను ప్రతిబింబించడంలో ఫొటోగ్రాఫర్లు ముఖ్యమైన బాధ్యత నిర్వహిస్తున్నారని వివరించారు.సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో ఫొటోగ్రఫీ రంగం మరింత విస్తరించిందని చంద్రబాబు తెలిపారు. కొత్త సాంకేతికతలను అందిపుచ్చుకుంటూ ప్రపంచ స్థాయి చిత్రాలను సృష్టిస్తున్న భారతీయ ఫొటోగ్రాఫర్ల ప్రతిభ ప్రశంసనీయమని అన్నారు. యువత ఈ రంగంలో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫొటోగ్రఫీ రంగానికి చెందిన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. సమాజానికి స్ఫూర్తినిచ్చే, సమాచారాన్ని అందించే, చరిత్రను నిలిపే చిత్రాలను మరింతగా సృష్టించాలని కోరుతూ ఫొటోగ్రాఫర్ల సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

# భారత-ఆస్ట్రియా ఎన్నికల సహకార చర్చలు

మెదటి పేజీ తరువాయి



న్యూఢిల్లీ, ఆగస్టు 19 (మనప్రజాప్రతినిధి): భారత ప్రధాన ఎన్నికల కమిషనర్, అంతర్జాతీయ ప్రజాస్వామ్య, ఎన్నికల సహాయ సంస్థ సభ్య దేశాల మండలి అధ్యక్షుడు జ్ఞానేశ్ కుమార్ బుధవారం భారత్‌లోని ఆస్ట్రియా రాయబారి డాక్టర్ రాబర్ట్ జిష్‌తో నిర్వచన్ సదన్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థల బలోపేతం, ఎన్నికల నిర్వహణలో పరస్పర సహకారం, ఎన్నికల సిబ్బంది శిక్షణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా రెండు దేశాలు ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు తమ కట్టుబాటును మరోసారి పునరుద్ఘాటించాయి. అంతర్జాతీయ ప్రజాస్వామ్య, ఎన్నికల నిర్వహణ సదస్సు2026లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగాలని ఇరుపక్షాలు అభిప్రాయపడ్డాయి. ప్రజాస్వామ్య సంస్థల సామర్థ్య పెంపు కోసం పరస్పర అనుభవాలను పంచుకోవడం అవసరమని పేర్కొన్నాయి.ఎన్నికల నిర్వహణలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పారదర్శకత, సమర్థత పెంపు వంటి అంశాలపై కూడా సమావేశంలో చర్చించినట్లు సమాచారం. ఎన్నికల ప్రక్రియను మరింత విశ్వసనీయంగా, ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయడంలో పరస్పర సహకారానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల విషయంలో కూడా రెండు దేశాలు కలిసి పనిచేయడానికి అంగీకరించాయి. ఆధునిక ఎన్నికల నిర్వహణ పద్ధతులు, సాంకేతిక నైపుణ్యాలు, శిక్షణా కార్యక్రమాల రూపకల్పనలో పరస్పర సహకారం పెంచాలని నిర్ణయించారు. ఎన్నికల వ్యవస్థల్లో ఉత్తమ విధానాలను ఒకరికొకరు పంచుకోవడం ద్వారా సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని అభిప్రాయపడ్డారు.అంతర్జాతీయ స్థాయిలో భారత ఎన్నికల వ్యవస్థకు లభిస్తున్న గుర్తింపు నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. అంతర్జాతీయ ప్రజాస్వామ్య మరియు ఎన్నికల సహాయ సంస్థలో భారత్ కీలక పాత్ర పోషిస్తుండగా, వివిధ దేశాలతో ఎన్నికల రంగంలో సహకారాన్ని విస్తరిస్తోంది. భారత్, ఆస్ట్రియా మధ్య జరిగిన ఈ చర్చలు భవిష్యత్తులో ఎన్నికల నిర్వహణ, శిక్షణ, ప్రజాస్వామ్య సంస్థల బలోపేతానికి కొత్త అవకాశాలను తెరవనున్నాయని అధికారులు భావిస్తున్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఎన్నికల పారదర్శకత, సిబ్బంది సామర్థ్య పెంపు వంటి అంశాల్లో ఉమ్మడి కార్యాచరణకు ఈ సమావేశం బాటలు వేసిందని పేర్కొంటున్నారు.

# నేరాల నియంత్రణకు డ్రోన్ నిఘా

మెదటి పేజీ తరువాయి



బాపట్ల, ఆగస్టు 19 (మనప్రజాప్రతినిధి): జిల్లాలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు బాపట్ల పోలీసులు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా క్రైమ్ ప్రోన్ ప్రాంతాలపై డ్రోన్ కెమెరాలతో నిరంతర నిఘా నిర్వహిస్తున్నారు. నేరాలకు అవకాశమున్న ప్రాంతాలను గుర్తించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపడుతున్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా అనుమానాస్పద కదలికలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు, ప్రజా శాంతికి భంగం కలిగించే ఘటనలను ముందుగానే గుర్తించి తక్షణ చర్యలు తీసుకునేలా పోలీసులు కార్యాచరణ రూపొందించారు. ముఖ్యంగా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలు, సున్నిత ప్రాంతాలు, గతంలో నేరాలు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.డ్రోన్ నిఘా వల్ల విస్తారమైన ప్రాంతాలను తక్కువ సమయంలో పరిశీలించే అవకాశం లభిస్తోందని పోలీసులు తెలిపారు. నేరస్థుల కదలికలను గుర్తించడం, ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడం, చట్టసంబంధ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు సంప్రదాయ పోలీసింగ్‌తో పాటు సాంకేతిక ఆధారిత పర్యవేక్షణను మరింత విస్తరించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు కూడా అనుమానాస్పద అంశాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రపంచ ఛాయాచిత్రకారులకు కిషన్‌రెడ్డి శుభాకాంక్షలు

మెదటి పేజీ తరువాయి



ప్రపంచానికి పరిచయం చేస్తున్న ఛాయాగ్రాహకుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. ఫొటోగ్రఫీ అనేది కేవలం ఒక కళ మాత్రమే కాకుండా కాలాన్ని బంధించే అద్భుత సాధనమని అన్నారు. ఛాయాచిత్రాలు చరిత్రను నమోదు చేయడంలో, సమాజంలోని ముఖ్యమైన ఘట్టాలను భద్రపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఒక ఫొటో అనేక భావోద్వేగాలను, సంఘటనలను, అనుభవాలను ఒక్క క్షణంలోనే ప్రజల ముందుకు తీసుకువస్తుందని పేర్కొన్నారు. కాలగమనంలో మరుగునపడిపోయే ఎన్నో సంఘటనలను చిత్రాల రూపంలో శాశ్వతంగా నిలిపేది ఛాయాగ్రాహకులేనని కొనియాడారు.ప్రపంచవ్యాప్తంగా సామాజిక, సాంస్కృతిక, ప్రకృతి, మానవీయ అంశాలను వెలుగులోకి తీసుకురావడంలో ఫొటోగ్రఫీ విశేష పాత్ర పోషిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో జరుగుతున్న మార్పులను, విజయాలను, సవాళ్లను ప్రజలకు చేరవేసే వారధిగా ఛాయాగ్రాహకులు నిలుస్తున్నారని తెలిపారు. వారి కృషి వల్లే అనేక కథనాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయని అన్నారు. ఒక మంచి చిత్రం తరతరాలకు జ్ఞాపకంగా నిలిచిపోతుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కుటుంబాల జ్ఞాపకాలు, చారిత్రక ఘట్టాలు, ప్రకృతి సౌందర్యం, మానవ జీవితంలోని ప్రత్యేక సందర్భాలు చిత్రాల రూపంలో చిరస్థాయిగా నిలుస్తాయని చెప్పారు. ఫొటోగ్రఫీ ద్వారా భావితరాలు గతాన్ని తెలుసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు.సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో ఫొటోగ్రఫీ రంగం మరింత విస్తరించిందని ఆయన తెలిపారు. ఆధునిక పరికరాలు అందుబాటులోకి రావడంతో కొత్త ఆలోచనలు, వినూత్న దృక్పథాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. అయినప్పటికీ ఒక గొప్ప చిత్రానికి సృజనాత్మకత, పరిశీలన, సహనం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రపంచ ఛాయాచిత్ర దినోత్సవం సందర్భంగా దేశంలోని ప్రతి ఛాయాగ్రాహకుడికి, ఫొటోగ్రఫీ ప్రేమికుడికి కిషన్‌రెడ్డి మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజాన్ని చైతన్యపరిచే, స్ఫూర్తినిచ్చే, చరిత్రను భద్రపరిచే చిత్రాలను మరింతగా సృష్టించాలని ఆకాంక్షించారు. భావితరాలకు మార్గదర్శకంగా నిలిచే ఎన్నో గొప్ప చిత్రాలను వారు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆగస్టు 25న ఉద్యోగ మేళా

మెదటి పేజీ తరువాయి



ఉత్తీర్ణులైన యువతకు కూడా అవకాశం కల్పించారు. 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు ఈ ఉద్యోగ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. ఎంపికైన ఫార్మసిస్ట్‌లకు నెలకు రూ.25 వేల వరకు, అసిస్టెంట్‌లకు రూ.16 వేల వరకు వేతనం అందించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలని నిరుద్యోగ యువతకు సూచించారు.అభ్యర్థులు తమ విద్యార్హతల ధ్రువపత్రాల జిరాక్స్ ప్రతులతో పాటు అవసరమైన పత్రాలను తీసుకుని నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. ఉద్యోగ మేళాలోనే ప్రాథమిక ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉద్యోగ మేళాకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం మెడ్ ప్లస్ మానవ వనరుల విభాగ ప్రతినిధి సాయి శైలేష్‌ను సంప్రదించవచ్చని యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో చీఫ్ టి. రాము తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# బ్యాంకులు రైతుల వద్దకే వెళ్లాలి

తరువాయి భాగం



సంస్థలు, విస్తృత ఆర్థిక మార్కెట్లు, వినూత్న ఆర్థిక వనరుల సమీకరణ అవసరమని స్పష్టం చేశారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన 50వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రైజింగ్2047 కేవలం విజన్ పత్రం కాదని, తెలంగాణ ప్రజలతో కుదుర్చుకున్న అభివృద్ధి ఒప్పందమని భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలంటే బ్యాంకింగ్ రంగం కూడా సమాంతరంగా రూపాంతరం చెందాల్సిన అవసరం ఉందని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని బ్యాంకులు తమ వ్యూహాలను రూపొందించుకోవాలని సూచించారు.వ్యవసాయం, గ్రామీణ రంగాలే తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని పేర్కొన్న ఉప ముఖ్యమంత్రి, రైతులకు అవసరమైన సమయంలోనే రుణాలు అందాలని అన్నారు. అర్హులైన రైతులు రుణాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, బ్యాంకింగ్ వ్యవస్థే రైతుల వద్దకు వెళ్లాలని స్పష్టం చేశారు. పాడి పరిశ్రమ, మత్స్యరంగం, ఉద్యానవనం, ఆయిల్‌పామ్, ఆహార ప్రాసెసింగ్ వంటి అనుబంధ రంగాలను కూడా అధికారిక రుణ వ్యవస్థలోకి తీసుకురావాలని సూచించారు. రైతులకు రుణాలు ఇవ్వడమే లక్ష్యం కాకుండా, ఆ రుణాలు అధిక ఆదాయంగా మారేలా చర్యలు ఉండాలని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రైతు రుణాన్ని తిరిగి చెల్లించలేకపోతే కేవలం వసూళ్లపైనే దృష్టి పెట్టకుండా, ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించాలని బ్యాంకులకు సూచించారు. ఉత్పాదకత, మార్కెట్ సదుపాయాలు, పంట అనంతర మౌలిక వసతులు, వర్కింగ్ క్యాపిటల్ వంటి అంశాలను కూడా రుణ విధానాల్లో భాగం చేయాలని కోరారు. జూన్ 2026 నాటికి రూ.52,337 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేసినందుకు బ్యాంకులను అభినందించిన ఆయన, రుణాల సకాల పంపిణీ కూడా అంతే ముఖ్యమని అన్నారు.సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం తెలంగాణ ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యాపారవేత్తలకు రుణం మంజూరు కావడం కంటే అవసరమైన సమయంలో నిధులు అందడం ముఖ్యమని చెప్పారు. దరఖాస్తు, మంజూరు, విడుదల ప్రక్రియలకు స్పష్టమైన గడువులు ఉండాలని ఆదేశించారు. ప్రస్తుత త్రైమాసికంలో క్రెడిట్ గ్యారంటీ పథకం కింద రూ.4,463 కోట్ల విలువైన 16,265 ప్రతిపాదనలకు ఆమోదం లభించడాన్ని స్వాగతించిన ఆయన, ఈ పథకం కింద రుణాలు పొందే పారిశ్రామికవేత్తలను తనఖాల పేరుతో ఇబ్బంది పెట్టవద్దని బ్యాంకులకు సూచించారు. తెలంగాణ రైజింగ్2047లో పేర్కొన్న క్యూర్, ప్యూర్, రేర్ విధానాలకు అనుగుణంగా ప్రాంతాల వారీగా రుణ వ్యూహాలు రూపొందించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. కృత్రిమ మేధస్సు, జీవ విజ్ఞానం, ఔషధ రంగం, విమానయాన, స్టార్టప్‌లకు అధునాతన ఆర్థిక సహాయం అందించాలని, తయారీ, గిడ్డంగులు, మౌలిక సదుపాయాలు, గృహనిర్మాణ రంగాలకు ప్రత్యేక రుణాలు ఇవ్వాలని పేర్కొన్నారు. అలాగే వ్యవసాయం, గ్రామీణ పరిశ్రమలు, మత్స్యరంగం, పాడి పరిశ్రమలకు చౌకైన, సకాలంలో రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధికి అనుగుణంగా "తెలంగాణ రైజింగ్2047 బ్యాంకింగ్ రోడ్‌మ్యాప్" రూపొందించాలని ప్రతిపాదిస్తూ, వ్యవసాయం, మహిళా పారిశ్రామికవేత్తలు, యువత ఉపాధి, హరిత ఆర్థిక వ్యవస్థ, డిజిటల్ ఆర్థిక చేర్పు వంటి రంగాల్లో స్పష్టమైన వార్షిక లక్ష్యాలు ఉండాలని భట్టి విక్రమార్క సూచించారు.

# పేదల మొహాల్లో చిరునవ్వే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



మనప్రజాప్రతినిధి// దినపత్రిక, ధూళిమిట్ట, జనగామ:జనగామ నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే,కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే జనగామ నియోజకవర్గం. దూళిమిట్ట మండలం,జాలపల్లి గ్రామంలో మండలపరిషత్ అధికారులతో కలిసి,గ్రామ సర్పంచ్ మరియు జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్ యాదవ్,ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రామానికి ఎంపీ,మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి,ద్వారా ముప్పై ఏడు ఇండ్లు మంజూరు అయ్యాయని గ్రామ పంచాయతీ తరుపున వారికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా కో పార్టీ ఆఫీస్ నిర్మించుకున్నది తప్పా,ఆశించిన స్థాయిలో పేదల కోసం ఏమీ చేయలేదని దుయ్యబట్టారు. కేవలం అధికారంలోకి వచ్చిన రెండున్నర సంవత్సరాల లో రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత గా నాలుగు లక్షల యాబై వేలు,రెండవ విడత కింద రెండు లక్షల యాబై వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి పేదల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరుశరాములు గౌడ్,జూనియర్ అసిస్టెంట్ పవన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి పున్న శ్రీనివాస్,వార్డ్ సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామస్తులు,పాల్గొన్నారు.

# శ్రీ శక్తి విధానం తొలగించాలంటూ...
# పాలిటెక్నిక్ విద్యార్థుల కళాశాల ముందు ఆందోళన



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్టు 19:శ్రీ శక్తి విధానాన్ని తొలగించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేగుంట పట్టణం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు బుధవారం కళాశాల గేట్ ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ శ్రీ శక్తి విధానం వల్ల పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ విద్యను, ఇతర స్కిల్ డెవలప్మెంట్ విభాగాలను కలపడం వల్ల జూనియర్ ఇంజనీరింగ్ పోదాము కోల్పోయి పాలిటెక్నిక్ గుర్తింపు హోదా పూర్తిగా తొలగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి వీలిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారన్నారు, లేకుంటే రాబోయే రోజుల్లో వీలిన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.

# అక్రమ రిజిస్ట్రేషన్లు వెంటనే ఆపాలి

**-సర్వే నంబర్ 305 లో అక్రమ రిజిస్ట్రేషన్లు వెంటనే ఆపాలి**
**-నాన్ అగ్రికల్చర్ భూమిని అగ్రికల్చర్ గా మార్చిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి**
**-తాసిల్దార్ కు వినతిపత్రం అందజేత**
**-సిపిఎం మండల కమిటీ డిమాండ్**



మనప్రజాప్రతినిధి//కొమురవెల్లి, జనగామ:జనగామ నియోజకవర్గం.నాన్ అగ్రికల్చర్ గుట్ట భూములను వ్యవసాయ భూములుగా చూపి అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని,అదేవిధంగా కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ సుందరీకరణ పనులను తొలగించడం సరైన పద్ధతి కాదని సిపిఎం కొమురవెల్లి మండల కమిటీ తీవ్రంగా ఖండించింది.గతంలో కొంత భూమిని పట్టేదారు మైనింగ్ పర్మిషన్ పొంది మైనింగ్ పనులు ప్రారంభించినప్పుడు మండలంలో ప్రజలకు ఇబ్బందులు ప్రమాదాలు కూడా జరిగిన పరిస్థితులు ఉన్నాయి. మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం సిపిఎం మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడారు.అయినాపూర్ గ్రామ శివారులోని సర్వే నెం. 305 లో ఉన్న సుమారు ఇరవై ఐదు ఎకరాల గుట్ట భూమిని కొంతమంది అక్రమార్కులు వ్యవసాయ భూమిగా చూపి రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని ఆరోపించారు.ఆ భూమిలో బ్రహ్మంగారి ఆలయం మరియు ఇతర దేవతల గుడులు ఉన్నాయని, స్థానికంగా దీనిని దాసారపు గుట్ట అని పిలుస్తారని తెలిపారు. ఇది పూర్తిగా మైనింగ్ పరిధిలోని గుట్ట భూమి అని,రాళ్ళు,గుట్టలను కూడా వ్యవసాయ భూములుగా మార్చి రిజిస్ట్రేషన్ చేయడం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు.ప్రధాన డిమాండ్లు సర్వే నెం. 305 లో జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్లను వెంటనే నిలిపివేయాలి నాన్ అగ్రికల్చర్ భూమిని అగ్రికల్చర్ గా మార్చిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తేలు ఇస్తారి,కర్రోల్ల ఎల్లయ్య,పాకనాటి బాలు,మేకల కృపాకర్,రవి,శ్రీను,మల్ల అంజయ్య,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# తపాస్ పల్లి రిజర్వాయర్‌ను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



మనప్రజాప్రతినిధి// దినపత్రిక, కొమురవెల్లి, జనగామ:జనగామ నియోజకవర్గం.జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,కొమ్మూరి ప్రతాపరెడ్డి,ఆదేశాల మేరకు బుధ బుధవారం రోజున తపాస్ పల్లి రిజర్వాయర్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించారు.చుట్టుపక్కల గ్రామాల్లో వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో రైతులు,ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రిజర్వాయర్‌లో అందుబాటులో ఉన్న నీటిని కొమురవెల్లి,చేర్యాల మండలాల పరిధిలోని చెరువులకు విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు.అదేవిధంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్,కొమ్మూరి ప్రతాపరెడ్డి,ఇరిగేషన్ డీఈ కి ఫోన్ చేసి,చుట్టుపక్కల గ్రామాల్లో ఎలినినో ప్రభావం వలన వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,చెరువులకు నీటిని విడుదల చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు.దీనికి స్పందించిన డీఈ,రేపు నీటిని విడుదల చేస్తామని తెలిపారు. తపాస్ పల్లి,రిజర్వాయర్ నిర్మాణం పూర్తి కావడంలో గతంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి కృషి,పట్టుదల కూడా ఎంతో కీలకమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.ఈ ప్రాంత రైతులు,గ్రామాల ప్రజలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో రిజర్వాయర్‌ను పూర్తి చేయించేందుకు ఆయన చేసిన కృషిని వారు గుర్తు చేసుకున్నారు.రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడానికి సానుకూలంగా స్పందించిన ఇరిగేషన్ అధికారులకు కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి,చేర్యాల మండలం,చేర్యాల పట్టణ,దూళిమిట్ట మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# చేగుంటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



మన ప్రజ ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, ఆగస్టు 19:మెదక్ జిల్లా, చేగుంట పట్టణ కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని చేగుంట మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం, చేగుంట సర్పంచ్ సండ్రుగు స్రవంతి సతీష్‌ల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా ఆవిష్కర్త, ఫోటోగ్రఫీ రూపకర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ఫోటో అనేది కేవలం ఒక చిత్రం మాత్రమే కాదని, అది ఒక కాలానికి, ఒక చారిత్రక సంఘటనకు, మధుర జ్ఞాపకానికి శాశ్వత సాక్ష్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మానవ జీవితంలోని అపురూప క్షణాలను శాశ్వతంగా భద్రపరిచే గొప్ప బాధ్యతను ఫోటోగ్రాఫర్లు అంకితభావంతో నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆరుట్ల పోచయ్య, క్యాషియర్ యశ్వంత్, డి. శ్రీనివాస్, యాదవ్, వెంకటేష్, విజయ్, వేణు, సండ్రుగు సతీష్, వార్డు సభ్యురాలు తలారి నాగరాణి లింగం, మండల ఫోటోగ్రాఫర్లు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో యువకుడు మృతి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఆగస్ట్ 19,:చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాసాయిపేట పట్టణ కేంద్రంలో కరెంట్ షాక్ తగిలి యువకుడు మృతి చెందాడు, చేగుంట పోలీస్ ల వివరాల ప్రకారం పట్టణానికి చెందిన ఎడ్ల ప్రవీణ్(32) బుధవారం తన వ్యవసాయం పొలం వద్ద బుష్ కట్టర్ తో గడ్డి తొలగిస్తుండగా పక్కనే ఉన్న వైర్లు తగిలి విద్యుత్ షాక్ కు గురయ్యాడు, వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించారు, భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# పీడీఎస్ బియాన్ని బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తిపై పీడీ యాక్ట్




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంపీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ చేయడం, అంతర్రాష్ట్రాలకు తరలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తూ అక్రమంగా ఆర్థిక లాభాలు ఆర్జిస్తున్న కాజా రామారావు అలియాస్ జయంతి రామారావుపై పీడీ యాక్ట్‌ను అమలు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిందితుడు కాజా రామారావు రేషన్ డీలర్లు, వారి ఏజెంట్ల ద్వారా కార్డుదారులకు అందాల్సిన సబ్సిడీ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా సేకరించేలా లబ్ధిదారుల బయోమెట్రిక్ వేలిముద్రలను దుర్వినియోగం చేసి బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయిస్తున్నట్లు తెలిపారు. 2026 ఏప్రిల్ 28 నుంచి మే 26 వరకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని కల్లూరు, తల్లాడ, ఎర్రుపాలెం, చంద్రుగొండ పోలీస్ స్టేషన్లలో నిందితుడిపై పీడీఎస్ బియ్యం అక్రమ కొనుగోలు సంబంధించి మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ కేసుల్లో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ ఎస్ ), ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ (ఇసిఎ), తెలంగాణ పీడీఎస్ కంట్రోల్ ఆర్డర్స్‌కు సంబంధించిన వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గతంలోనూ ఇదే తరహా కేసులు నిందితుడిపై 2024లో కూడా ఖమ్మం జిల్లాలోని తల్లాడ, కల్లూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి సంబంధించి మరో రెండు కేసులు నమోదయ్యాయని, అయినప్పటికీ తన అక్రమ కార్యకలాపాలను మార్చుకోకుండా కొనసాగించినట్లు తెలిపారు.ఇలాంటి కార్యకలాపాల ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పేదలకు ఉద్దేశించిన ఆహార భద్రత వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతోందని, సమాజానికి అవసరమైన నిత్యావసర వస్తువుల సరఫరా వ్యవస్థను కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిపై గతంలో పలుమార్లు కేసులు నమోదు కావడంతో పాటు,బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 35(3) కింద నోటీసులు జారీ చేసినప్పటికీ తన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని, ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్ అమలు చేసి సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం కాజా రామారావును బుధవారం అదుపులోకి తీసుకోని హైదరాబాద్‌లోని చంచల్‌గూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగింది.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు

# దివ్యాంగులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది...



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది ఆత్మస్థైర్యంతో ముందడుగు వేసి సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలిదివ్యాంగులకు ఉచితంగా త్రీ వీలర్ (ట్రై మోటార్) సైకిళ్ళ పంపిణీ చేసిన మంత్రిఖమ్మం/ కూసుమంచి, దివ్యాంగుల సంక్షేమానికి, వారి ఆర్థిక, సామాజిక వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వం తరపున వంద శాతం సబ్సిడీపై సమకూర్చిన త్రీ వీలర్ (ట్రై మోటార్) సైకిళ్ళను బుధవారం కూసుమంచి క్యాంపు కార్యాలయం వద్ద పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా, తమ స్వశక్తితో జీవించేందుకు అవసరమైన సహాయ ఉపకరణాలను ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. రవాణా సౌకర్యం సులభతరం కావడానికి ఈ ట్రై మోటార్ సైకిళ్లు ఎంతో తోడ్పడతాయని అన్నారు. దివ్యాంగత్వాన్ని వైకల్యంగా భావించకుండా, బలమైన ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. సరైన పట్టుదల ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ లేదని, దివ్యాంగులు సమాజంలో స్వయం సమృద్ధి సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షించారు.రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి దివ్యాంగునికి ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, ఇతర సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, దివ్యాంగ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ బంగారంతో ఫైనాన్స్ సంస్థకు టోకరా




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:సి సి పోలీస్ స్టేషన్ ఖమ్మంముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన సిసియస్ పోలీసులు నకిలీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి ఫైనాన్స్ సంస్థ నుంచి రుణాలు పొందుతూ మోసాలకు పాల్పడుతున్న ముఠాపై ఖమ్మం సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిసియస్ ఇన్స్పెక్టర్ ఎస్. రాజ్‌కుమార్ గౌడ్ తెలిపారు.ముత్తుట్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ ఫిర్యాదు మేరకు సిసియస్ ఏసీపీ మహ్మద్ సర్వర్ పర్యవేక్షణలో విచారణ జరిపి ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి 11 నకిలీ బంగారు ఉంగరాలు, మొత్తం 35.8 గ్రాముల బరువు, సుమారు రూ.4 లక్షల విలువైన ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సీసీఎస్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. నిందితులు నకిలీ బంగారు ఆభరణాలను సిద్ధం చేసుకుని వాటిని అసలైన బంగారంగా చూపిస్తూ నగరంలోని ముత్తుట్ గోల్డ్ లోన్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందిన్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడిగా ఇసంపల్లి సాయివంశీ (34) షేక్ మహబూబ్ (33), జూపల్లి రాము (35)లను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో కొక్కిరేణి సందీప్ (27), ముండాడ రామచందర్ (39) పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని తెలిపారు.కేసు దర్యాప్తులో చురుకుగా పనిచేసిన ఎస్సై వంశీ, హెడ్ కానిస్టేబుల్ ఓం ప్రకాశ్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, హరి, జానీ, నరసింహారావు, శ్రీధర్, సతీష్ తదితరులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగమన నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. సిద్దిపేట జిల్లా,చేర్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు చేర్యాల మండల సిపిఎం మరియు జిల్లా వ్యవసాయ సంఘం మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా వ్యవసాయ సంఘం ఏఐకేఎస్ కార్యదర్శి వెంకట్ మావో మాట్లాడుతు, జీవో యాబై ఒకటీని సవరించి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి,గ్రామపంచాయతీ కార్మికులను రెండవ పిఆర్సి లో గుర్తించాలి,వారికీ కనీస వేతనం ఇరవై ఆరు వేల జీతం ఇవ్వాలి,ప్రతినెల జీతం డబ్బులు అకౌంట్ లో జమ చేయాలి.ప్రతి కార్మికుడికి ప్రమాద బీమా ఇరవై లక్షలు ఇవ్వాలి.ప్రతి కార్మికుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలి.గ్రామపంచాయతీ కార్మికుడు చనిపోతే దహన సంస్కారాలకు ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించాలి.ప్రతి ఒక కార్మికునికి హెల్త్ కార్డు పంపిణీ చేయాలి.ప్రతి కార్మికునికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం కట్టించాలి.శానిటైజేషన్ సామాగ్రి సబ్బులు,కొబ్బరినూనె,చేతులకు గ్లౌజులు,కాళ్లకు బూట్లు, ఇవ్వాలి.పిల్లల చదువుల కోసం ఆర్థిక

# అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు ఇస్తాం...





మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా: రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పల్లెగూడెం సమగ్ర అభివృద్ధికి రూ.61.76 కోట్లు కేటాయించినట్లు వెల్లడి పల్లెగూడెం గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి ఖమ్మంఅర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పల్లెగూడెంలోని ప్రభుత్వ, అసైన్డ్ భూములను గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలో ఉంటే, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణలను గుర్తించిన వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడికీ సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకోసమే భూములను సమీకరించి ఇళ్ల స్థలాలు అందిస్తామని తెలిపారు.పల్లెగూడెం సమగ్ర వికాసానికి రూ. 61.76 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి అన్నారు. గ్రామంలో ఇప్పటికే రూ.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని, గొల్లగూడెం నుంచి పల్లెగూడెం వరకు ఎన్ఎస్పీ కాల్వ గట్టుపై రూ. 5.80 కోట్లతో మోడల్ సీసీ రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా, పల్లెగూడెం నుంచి మంగళగూడెం వరకు రూ.55 కోట్లతో చేపట్టే బీటీ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు చెప్పారు.రూ.20 లక్షల వ్యయంతో పంచాయతీ కార్యాలయ భవనాన్ని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నాణ్యతతో పూర్తి చేయడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను మంత్రి అభినందించారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షలతో నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారుఅర్హులైన వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని మంత్రి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, జిల్లాలో 110 గ్రామ పంచాయతీ నూతన భవనాలు మంజూరై అన్ని గ్రౌండింగ్ అయి, వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అంగన్వాడీలకు నూతన భనవాల నిర్మాణం తుది దశలో ఉందన్నారు. వివో భవనాల నిర్మాణానికి 20 చోట్ల స్థల సమస్య ఉన్నట్లు, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధ్యతగా వ్యవహరిస్తూ అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఇఇ మహేష్ బాబు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, కమీషనర్ శ్రీనివాస రెడ్డి, పల్లెగూడెం సర్పంచ్ చుండూరి సుజన కృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బి ఎం ఎస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి గిన్నిస్ వరల్డ్ రికార్డ్




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 19 : బిఎంఎస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి మరో గర్వకారణం చెన్నైలో జరిగిన ప్రతిష్టాత్మక అఫీషియల్ గిన్నెస్ వరల్డ్ రికార్డ్ ఈవెంట్‌లో పాల్గొని మా అకాడమీ విద్యార్థిని గద్దల యశస్విని, కృష్ణ సాయి లు విశిష్ట ప్రతిభ కనబరచి గిన్నెస్ వరల్డ్ రికార్డ్ సర్టిఫికేట్ మరియు మెడల్ సాధించటం బీఎంఎస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీకి ఎంతో గర్వకారణం ఈ విజయం వారు క్రమశిక్షణ నిరంతర సాధన మరియు కఠోర శ్రమకు నిదర్శనం అలాగే వారి తల్లిదండ్రులు శ్రీ గద్దల అశోక్ రత్న కుమారి లు వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తూ అండగా నిలిచినందుకు అభినందనీయులు పిల్లల విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంత ముఖ్యమో ఈ విజయం మరోసారి నిరూపించింది బీఎంఎస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ లో అందిస్తున్న నాణ్యమైన శిక్షణ, క్రమశిక్షణ, అంతర్జాతీయ స్థాయి అవకాశాల వల్లే మా విద్యార్థులు ఇలాంటి అరుదైన విజయాలను సాధించగలుగుతున్నారు గద్దల యశస్విని కృష్ణ సాయికి కుటుంబ సభ్యులకి బీఎంఎస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ తరఫున హృదయపూర్వక అభినందనలు వారు మరెన్నో జాతీయ అంతర్జాతీయ విజయాలు సాధించి బీఎంఎస్ అకాడమీకి మరియు మిర్యాలగూడకు మరింత పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం మాస్టర్ మధు బీఎంఎస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మిర్యాలగూడ

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు




మనప్రజాప్రతినిధి //తిరుమలగిరి:87 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేదికలను తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ మండే డాగ్యూరె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల అధ్యక్షులు సుంకరి సుధీర్ ఫోటోగ్రఫీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.స్థానిక ఎస్సై ను శాలువాతో సన్మానించారు. ఫోటోగ్రాఫర్ల సమస్యలపై సమావేశం నిర్వహించి మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ధరలను నిర్ణయించి యూనియన్ సభ్యులు పాటించాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ ఫోటోగ్రాఫర్ వంగూరి యాదగిరి, జిల్లా కోశాధికారి బండారు లాలు,ఉపాధ్యక్షుడు పరశురాములు,ప్రధాన కార్యదర్శి దామెర రమేష్,కోశాధికారి సన్నీ , వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్ము భాస్కర్,కార్యదర్శి మహేష్, కుటుంబ భరోసా ఇంచార్జి బోండ్ల అర్జున్, సీనియర్ ఫోటో గ్రాఫర్లు శ్రీరాములు,నారాయణ,మల్లేష్,కిష్టు నాయక్, గంగాధర్,అశోక్ ,కళాశ్రీప్రవీణ్,శ్రీనివాస్,సంతోష్, మహేష్, బాబేష్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ పాపన్న అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఆగస్టు 18/అల్లాదుర్గ్ :అల్లాదుర్గం మండల పరిధిలోని గడి పెద్దాపూర్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హరికృష్ణ,గౌడ సంఘాల నాయకులు చెన్నకృష్ణ గౌడ్, సాయిలు గౌడ్ లు మాట్లాడుతూ బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని బహుజనుల ,రాజ్యాధికారం కోసం ఆనాటి మొగులులను ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగరవేసిన ధీరుడని వారు కొనియాడారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి బహుజన వర్గాలకే కాకుండా నేటి ఉద్యమకారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అన్నారు. సర్దార్ పాపన్న ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, మాజీ ఎంపిటిసి రమేష్ గుప్తా, నాయకులు కృష్ణ గౌడ్, రాజా గౌడ్, సత్యనారాయణ గౌడ్, విట్టల్, కార్యదర్శి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రయత్నంలో...
# డి డబ్ల్యూ ఎస్ మిర్యాలగూడ విద్యార్థుల ఘన విజయం




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక మిర్యాలగూడ ఆగస్టు 19:మిర్యాలగూడ చెన్నైలో ఆగస్టు 16న నిర్వహించిన అధికారిక గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రయత్నంలో ఢిల్లీ వరల్డ్ స్కూల్ మిర్యాలగూడకు చెందిన నలుగురు విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రతిభను కనబరిచి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారుపాఠశాల కరాటే మాస్టర్ సెన్సై ఎ. మధు మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ బహుమతులను సాధించడంతో పాటు సర్టిఫికెట్లు మరియు మెడల్స్ అందుకున్నారు.ప్రథమ బహుమతి ముహమ్మద్ అలీ ఎస్ కె మహెబూబ్ హుస్సేన్ ఎస్ కె ద్వితీయబహుమతిఎన్ ఓంకారేశ్వర్జి శ్రీ సాత్విక్పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కె.ఆర్ గౌరి విద్యార్థులను అభినందిస్తూ వారి అంకితభావం క్రమశిక్షణ పట్టుదల కృషిని ప్రశంసించారు విద్యార్థులు ఢిల్లీ వరల్డ్ స్కూల్ మిర్యాలగూడకు మంచి పేరు తీసుకురావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారుఅలాగే విద్యార్థులను శిక్షణ ఇచ్చి, ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో పాల్గొనేలా ప్రోత్సహించిన సెన్సై ఎ మధు గారి అంకితభావం ధైర్యం మరియు కృషిని ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారుఈ ఘన విజయం విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు ఢిల్లీ వరల్డ్ స్కూల్ మిర్యాలగూడ కుటుంబం మొత్తానికి ఎంతో గర్వకారణంగా నిలిచింది

# జిల్లా డి డబ్ల్యూ ఓ అధికారి ఏకపక్ష వైఖరిని మార్చుకోవాలి

-జిల్లా స్థాయి కమిటీలో ఎన్.పి.ఆర్.డి.సంఘానికి ప్రాతినిధ్యం కల్పించాలి
-అధిక మద్దతు గల వికలాంగులకు ప్రత్యేక రాయితీ కల్పించే చర్యలు తీసుకోవాలి
-ఎన్ పి ఆర్ డి సిద్దిపేట జిల్లా కమిటీ విజ్ఞప్తి











మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజకవర్గం.సిద్దిపేట జిల్లాలోని వికలాంగులకు జిల్లా కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ అనేక పర్యాయాలు జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన ఎన్ పి ఆర్ డి.సంఘంను వదిలేసి వారికి అనుకూలంగా ఉన్నవారికి జిల్లా కమిటీ సమాచారాన్ని చేరవేసి వారిని మాత్రమే జిల్లా కమిటీ లో చేర్చుకోవడం,డి డబ్ల్యు ఓ,చేసిన ఏకపక్ష వైఖరిని నిరసనగా ఎంపీ ఆర్డీ సిద్దిపేట జిల్లా కమిటీ బృందం బుధవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏం.అడివయ్య మాట్లాడుతూ 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తి అవుతుందనీ,ఈ చట్టం అమలు అలాగే పర్యవేక్షణ కోసం 2016 ఆర్పిడి చట్టం సెక్షన్ అరవై ప్రకారం వైకల్యంపై కేంద్ర,రాష్ట్ర సలహా బోర్డులు అలాగే జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు.సెక్షన్ డేబై రెండు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి నిర్దేశించే విధులను నిర్వర్తించడానికి వైకల్యంపై జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని చట్టంలో ఉన్నప్పటికీ,జిల్లాలో గత అనేక సంవత్సరాలు నుండి కమిటీని ఏర్పాటు చేయడం లేదన్నారు.కమిటీ ఏర్పాటు చేయాలని అనేక పర్యాయాలు జిల్లా అధికారులకు వినతి పత్రాలు ఎన్ పి ఆర్డీ సంఘం ఇచ్చిందని,సంఘాన్ని పక్కనపెట్టి డి డబ్ల్యు ఓ,కు అనుకూలంగా ఉన్న వారిని మాత్రమే సమాచారాన్ని అందించి జిల్లా కమిటీ వేయడం 2016 వికలాంగుల చట్టాన్ని ఉల్లంఘించడమేనని,డి డబ్ల్యూ ఓ,తమ ఏకపక్ష వైఖరిని మార్చుకోకపోతే వికలాంగుల సంక్షేమ శాఖ ప్రభుత్వ కార్యదర్శి కి ఫిర్యాదు చేస్తామని,అప్పటికీ డి డబ్ల్యు ఓ,వైఖరిలో మార్పు రాకుంటే కమిటీని రద్దు చేసే వరకు జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని తర్వాత జరిగే పరిణామాలకు డిడబ్ల్యుఓ,బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించాడు.అలాగే సెక్షన్ ముప్పై ఎనిమిది ప్రకారం అధిక మద్దతు అవసరం ఉన్న వికలాంగులకు ప్రత్యేక రాయితీలు కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని,చట్టం అమలు పర్యవేక్షణ పట్ల జిల్లాలోని ప్రభుత్వ అధికారులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరాడు.ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. అడివయ్య,జిల్లా గౌరవ అధ్యక్షులు జి.భాస్కర్,జిల్లా అధ్యక్షులు ఎండి.సాజిద్,చేర్యాల డివిజన్ అధ్యక్షులు తుమ్మలపల్లి అనిల్,ఉపాధ్యక్షులు తాండ్ర సత్తయ్య,ప్రధాన కార్యదర్శి బయ్యారపు ఆంజనేయులు,సహాయ కార్యదర్శి పర్వతం మల్లయ్య,జిల్లా నాయకులు ప్రభాకర్,శ్రీనివాస్,వేల్పుల యాదగిరి,కనకరాజు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో రేవంత్

-ఖర్గే అధ్యక్షతన కీలక సమావేశం
-హాజరైన సోనియా, రాహుల్, ప్రియాంక
-కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల పాల్గొనిక
-పార్టీ భవిష్యత్ వ్యూహాలపై చర్చ




న్యూఢిల్లీ, ఆగస్టు 19 (మనప్రజాప్రతినిధి): అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. పార్టీకి సంబంధించిన కీలక అంశాలు, భవిష్యత్ కార్యాచరణ, రాజకీయ పరిస్థితులపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేతలు, పార్టీ కీలక నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్పర్సన్ సోనియా గాంధీ, లోక్సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీతో పాటు వర్కింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా పార్టీ బలోపేతం, రాబోయే రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే వ్యూహాలపై నాయకత్వం అభిప్రాయాలను పంచుకున్నట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రాల్లో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించడంతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యే విధానాలపై చర్చించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కేంద్ర, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కూడా అభిప్రాయాల మార్పిడి జరిగినట్లు సమాచారం. దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ పాత్రను మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యలపై ఉద్యమాలను విస్తరించడం, సంస్థాగతంగా పార్టీని బలపర్చడం వంటి అంశాలు సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. రాష్ట్రాల నుంచి వచ్చిన నాయకులు తమ అభిప్రాయాలు, సూచనలను నాయకత్వం ముందుంచారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజాపాలన విధానాల గురించి కూడా రేవంత్ రెడ్డి సమావేశంలో ప్రస్తావించినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రాల్లో పార్టీ ప్రభుత్వాల పనితీరును ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరవేయాల్సిన అవసరాన్ని నాయకులు నొక్కి చెప్పినట్లు సమాచారం. సమావేశం అనంతరం రేవంత్ రెడ్డి సామాజిక మాధ్యమ వేదికలో స్పందిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నట్లు వెల్లడించారు. మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వర్కింగ్ కమిటీ సభ్యులు హాజరైనట్లు పేర్కొన్నారు.

# ఇల్లంతకుంటలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు




మన ప్రజాప్రతినిధి/ మనకొండూరు తేదీ 19 ఆగస్టు :వెయ్యి మాటలు చెప్పలేని భావాన్ని ఫోటో చెపుతుందని గూడ బాబు అన్నారు. ప్రతి ఫోటో వెనక ఫోటో గ్రాఫర్ కృషి, శ్రమ ఎంతో ఉంటుందని పేర్కొన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటో పితామహుడు లూయిస్ డాగోరే చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల ఫోటో, వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు గూడ బాబు మాట్లాడుతూ నేటి కెమెరాను కనుగొని 187 సంవత్సరాలు అవుతుంది. ఒక ఫోటో అది వేల భావాలను, అసంఖ్యాక జ్ఞాపకాలను పదిలం చేస్తుంది. ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక కళ కాదు, అది కాలంతో కరిగిపోని ఓ అద్భుతమైన క్షణం. మనుషుల మధ్య సంబంధాలు, జ్ఞాపకాలు, వింతలు, విశేషాలు ఇలా ప్రతి ఒక్క విషయాన్ని దృశ్యరూపంలో బంధించి మన ముందుకు తీసుకొస్తుంది.19వ శతాబ్దంలో మొదలైన ఈ అద్భుతమైన కళ, నేటి డిజిటల్ యుగంలో మరింత పురోగతి సాధించింది. ఈ అద్భుతమైన కళ వెనుక ఉన్న కృషి, శాస్త్రం, చరిత్రను గుర్తుచేసుకోవడానికి, అలాగే ఈ కళను నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఫోటోగ్రాఫర్లను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకుంటున్నాం.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు 1839లో ఫ్రాన్స్‌లో ప్రారంభమయ్యాయి. అదే సంవత్సరం జోసెఫ్ నైస్ ఫోర్ , లూయిస్ డాగ్యురే అనే ఇద్దరు ఫ్రెంచ్ శాస్త్రవేత్తలు "డాగ్యురోటైప్" అనే ఒక ఫోటోగ్రఫీ ప్రక్రియను కనుగొన్నారు. దీని తర్వాత, 1839 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం ఈ ఆవిష్కరణను ప్రపంచానికి ప్రకటించి, దానికి పేటెంట్ హక్కులు కల్పించింది. ఈ చారిత్రక రోజుకు గుర్తుగా, ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మఠం వెంకటేశం, ఉపాధ్యక్షుడు రేగుల రవి, మఠం తిరుపతి, రేగుల కృష్ణ, గొర్రె రాము,మామిడి కమలాకర్, పిట్టల యాదగిరి, జేరిపోతుల దాస్, నరేష్, కన్నా, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# పరకాల టికెట్‌పై కాంగ్రెస్‌లో కలకలం

-సీఎం వ్యాఖ్యలపై సుష్మిత అభ్యంతరం
-కొండా మురళికి అన్యాయం జరుగుతోందన్న ఆరోపణ
-అధిష్ఠానమే అభ్యర్థులను నిర్ణయిస్తుందన్న వ్యాఖ్య



హైదరాబాద్, ఆగస్టు 19 (మనప్రజాప్రతినిధి): తెలంగాణ కాంగ్రెస్‌లో పరకాల అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ అంశం మరోసారి రాజకీయ చర్చకు దారి తీసింది. ఇటీవల జరిగిన కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉండగానే అభ్యర్థిత్వంపై ప్రకటనలు చేయడం సరికాదని ఆమె వ్యాఖ్యానించారు. పరకాల నియోజకవర్గంలో మరోసారి రేవూరి ప్రకాశ్‌రెడ్డికే టికెట్ ఇస్తామని ముఖ్యమంత్రి ఎలా ప్రకటిస్తారని సుష్మిత ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సంప్రదాయాల ప్రకారం అభ్యర్థుల ఎంపిక అధిష్ఠానం పరిధిలో ఉంటుందని, వ్యక్తిగతంగా ఎవరూ నిర్ణయాలు ప్రకటించలేరని అన్నారు. స్థానిక స్థాయిలో ప్రజల అభిప్రాయాలు, పార్టీ పరిస్థితులు, నాయకుల పనితీరును పరిగణనలోకి తీసుకుని అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు.తన తండ్రి కొండా మురళిని పార్టీ నాయకత్వం పక్కన పెడుతోందని సుష్మిత ఆరోపించారు. కొండా మురళి సాధారణ రాజకీయ నాయకుడు కాదని, అనేక రాజకీయ పరిణామాలకు కీలక పాత్ర పోషించిన నాయకుడని చెప్పారు. రేవంత్‌రెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కాంగ్రెస్‌లో మొదటగా మద్దతు తెలిపింది కొండా దంపతులేనని గుర్తు చేశారు. పీసీసీ చీఫ్ అయిన తర్వాత కూడా తమ కుటుంబానికి తగిన గుర్తింపు లభించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా రాకపోయినా కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తామని పార్టీ నాయకత్వం హామీ ఇచ్చిందని సుష్మిత పేర్కొన్నారు. అయితే ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. సంగారెడ్డి వంటి నియోజకవర్గాల విషయంలో అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని చెప్పే నాయకత్వం, పరకాల విషయంలో మాత్రం ముందస్తు ప్రకటనలు చేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. దీనిపై పార్టీ స్పష్టత ఇవ్వాలని కోరారు.యువతకు అవకాశాలు కల్పించాలని మాట్లాడే నాయకులు, ఇప్పటికే పదవిలో ఉన్న నాయకులకే మళ్లీ టికెట్లు ఇస్తామని ప్రకటించడం విరుద్ధ ధోరణి అని ఆమె వ్యాఖ్యానించారు. బీసీ వర్గాలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం లేదని కూడా ఆరోపించారు. రాజకీయ నాయకత్వంలో సమతుల్యత, నిబద్ధత అవసరమని పేర్కొంటూ పలు అంశాలపై సీఎం తీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపైనా సుష్మిత విమర్శలు గుప్పించారు. రాష్ట్ర రాజకీయాల్లో కొందరు నాయకులు అధిక ప్రభావం చూపుతున్నారనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆమె చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో చర్చనీయాంశంగా మారాయి. పరకాల టికెట్ వ్యవహారం రానున్న రోజుల్లో మరింత రాజకీయ ప్రాధాన్యం సంతరించుకునే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.